# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 02, నవంబర్ 2024 పేజీలు - 8


# ఇంటింటి కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలి


## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అందరు సహకరించాలి- నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ముఖ్యంగా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లు పకడ్బందీగా వివరాలను సేకరించాలన్నారు. శుక్రవారం ఆమె సమగ్ర కుటుంబ సర్వే విషయమై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఎన్యుమరేటర్ వద్ద ఎన్యుమరేషన్ మ్యాపు, స్టిక్కర్, ఇండ్ల జాబితా తప్పనిసరిగా ఉండాలన్నారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో నిర్దేశించిన ఎన్యుమరేటర్లతోపాటు, రిజర్వులో మరికొంతమంది ఎన్యుమరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిఓలు ఎన్యుమరేటర్ల సర్వేను పరిశీలించాలని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేకు

# డెంటల్ డాక్టర్ల నియామకం ఎప్పుడు...?

- తీరని ఫ్లోరోసిస్ బాధితుల బాధలు
- జిల్లాలో నలుగురు డెంటల్ డాక్టర్లైతే... ఒక్కరే విధులకు హాజరు
- మిర్యాలగూడలో డెంటల్ డాక్టర్ పోస్ట్ ఖాళీ






నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లాలో ప్రజలు ఫ్లోరోసిస్‌తో నడుముల వంకర, నడవలేక చేతి కర్రతో నడవడం 20 ఏళ్లకే 60 ఏళ్ల వయసు వారిగా మారి పంటి జబ్బులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ జిల్లాలో ఏళ్ల తరబడి డెంటల్ డాక్టర్ల నియామకం లేకపోవడంతో ప్రజలు పుచ్చిన పండ్లతో పాటు రంధ్రాలు పడిన, పండ్లపై చారలు వచ్చినవారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంటల్ డాక్టర్లు లేకపోవడంతో పేద ప్రజలు సైతం ప్రవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షలాది రూపాయలు చెల్లించి వైద్యం చేయించుకుంటున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదని పేద ప్రజలు ఆరోపిస్తున్నారు. నల్గొండ జిల్లాకు ఆనుకొని కృష్ణానది ప్రవహిస్తు మిషన్ భగీరథ మంచినీటిని సరఫరా చేస్తున్న జిల్లాను ఫ్లోరోసిస్ భూతం వదలడం లేదు. జిల్లాలో 1945లోనే లోరోసిస్‌ను గుర్తించారు. జిల్లాలో 1.5 పిపి యంకు మించి ఉండడంతో మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా డెంటల్ సమస్యలతో మిగతా 2లో

# ఘనంగా శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి కళ్యాణం





దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలం వాడపల్లిలో గల ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సారధ్యంలో స్వాతి నక్షత్రం సందర్భంగా 726 సంవత్సరముల తర్వాత నిర్వహించిన శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణ మహోత్సవంలో సతీ సమేతంగా పాల్గొన్న నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి దంపతులు, ఐఏఎస్ శరత్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసి కేతావత్ శంకర్ నాయక్, మండల నాయకులు ఇండియా సిమెంట్ యజమాన్యం జిఎం మోజేష్, శ్రీను, బాబు, సిఎస్ఓ రవికుమార్, వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.



# బుద్ధవనం పరిసరాల్లో స్టార్ హోటల్ నిర్మాణం వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు

## పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

## నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డి.పాటిల్ (దాజి)తో కలిసి పరిశీలించారు. ముందుగా విజయ విహర్‌లో బుద్ధవనం లే-అవుట్, విజయ విహార్ లేఔట్లను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుద్ధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి.ప్రకాష్ రెడ్డి, బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మిగతా 2లో

# ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

సరైన తేమశాతంతో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. లారీలు, హమాలీలు, ఇతర సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. మద్దతు ధర పొందేందుకు, అలాగే తేమ కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా ఉండేందుకు గాను, ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆమె రైతులతోకోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ముందుగా ఆమె కట్టంగూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని, నకిరేకల్ మండలం చెన్నాళగడ్డ, నల్గొండ సమీపంలోని ఆర్జలబావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కట్టంగూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీల సమస్య ఉందని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆమె ఆదేశించారు. 17% లోపుగా తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఉంచకుండా తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. శాలిగౌరారం మార్కెట్ యార్డ్‌లో మిగతా 2లో

సూర్య



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా లక్ష్మీనారాయణ



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన చింతల లక్ష్మీనారాయణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలలో పాల్గొని తన కంటూ గుర్తింపు పొందిన ఉద్యమ నాయకుడు చింతల లక్ష్మీ నారాయణ, తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అడుగుజాడలో నడుస్తూ ఆయనకు సన్నిహితంగా ఉంటూ తెలంగాణ సాధనలో కీలక ప్రాత పోషించిన వారిలో లక్ష్మీ నారాయణ ఒక్కరు. ఉద్యమ పోరాటాలో చురుకుగా పాల్గొన్న లక్ష్మీనారాయణను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ చింతల లక్ష్మీనారాయణను ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియామకం చేశారు. ఈ సందర్భంగా చింతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన వంతుగా తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చెప్పిన మేనిఫెస్టో ప్రకారం తెలంగాణ ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు తెలంగాణ ఉద్యమకారుల పక్షాణ నిలమడి పోరాటం చేస్తానని చింతల లక్ష్మీనారాయణ తెలిపారు.

# డెంటల్ డాక్టర్ల నియామకం ఎప్పుడు....?

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం క్లోరోసిస్‌ను రూపుమాపలేక పోతుంది. 1945లో ప్రపంచంలోనే అత్యధికంగా నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ ఉందని భారత ప్రభుత్వం గుర్తించింది. ఫ్లోరోసిస్ బాధితులు 3.5 లక్షల మంది జిల్లాలో ఉన్నట్లు సమాచారం. మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడెం, నాంపల్లి, చండూరు, మునుగోడు తదితర మండలాల్లోని ప్రజలకు ఎక్కువగా పండ్లు పుచ్చుకోవడం, రంధ్రాలు పడటం జరుగుతుంది. ప్రస్తుతం కొత్త కొత్త చికిత్సలు అందుబాటులోకి వచ్చినప్పటికీ జిల్లాలో మాత్రం డెంటల్ డాక్టర్లు లేకపోవడం విచారకరం. ఎక్కువగా పుచ్చి పండ్లకు (డెంటల్) సిమెంట్ పెట్టడం ,రూట్ కెనాల్ చేయడం, క్యాప్సిల్స్ పెట్టడం వంటి చికిత్సలు చేస్తున్నారు. నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్, నకిరేకల్, దేవరకొండ, మిర్యాలగూడ ఆస్పత్రుల్లో మొత్తం నలుగురు డాక్టర్లు నియామకమైనప్పటికీ ఒక్క దేవరకొండలో మాత్రమే డెంటల్ డాక్టర్ విధి నిర్వహణలో ఉన్నారు. మిర్యాలగూడ ఆస్పత్రిలో ఉన్న డెంటల్ డాక్టర్ పోస్టు ఖాళీ అయింది. అదేవిధంగా నాగార్జునసాగర్, నకిరేకల్ ఆసుపత్రుల డెంటల్ డాక్టర్లు పై చదువులకు వెళ్లారు. జిల్లాలో ప్లోసిస్ మహమ్మారితో ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నప్పటికీ డెంటల్ డాక్టర్ల నియమాగం లేకపోవడం గమనారం. సంవత్సరాల తరబడి ప్రభుత్వం నోటిఫికేషన్ వేయకపోవడంతో జిల్లాలో ఫ్లోరోసిస్ బాధితులు ప్రైవేట్ లో వెళ్లి వైద్యం చేయించుకోలేక పుచ్చు పండ్లు, రంధ్రాలు పడిన పండ్లతో నానా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో 2015లో మిషన్ భగీరథ పథకం మొదలైంది అయినప్పటికీ ఫ్లోరిన్ బాధ ఇంకా పోలేదని ప్రజలు చెప్తున్నారు. జిల్లాలో 18, లక్షల బోరుబావు ప్రజలు ఎక్కువగా ఈ బోరు బావులనీళ్లు తాగుతున్నందునై ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా భూగర్భ నీటిని వాడటం వలన దంతాల సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. 20 ఏళ్ల యువత 60 ఏళ్ల వృద్ధుడిగా మారి చేతి కర్రతో నడుస్తుండడం పలువురిని ఆశ్చర్యపరుస్తుంది. అదేవిధంగా పెద్దలతోపాటు చిన్న పిల్లలకు కూడా పండ్లు పుచ్చుకోవడం రంధ్రాలు పడడం, దంతాలపై గార పట్టడం జరుగుతున్నాయి. తెల్లగా అందంగా ఉండవలసిన దంతా లు ఫ్లోరోసిస్తో రకరకాల జబ్బులతో సామాన్య ప్రజలు నరకయాతన పడుతున్నారు దంతాల సమస్యలతో ప్రజలు యువకులు, చిన్నారులు అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఇప్పటికైనా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఇలా త్రిపాఠి ఫ్లోరిన్ సోకి దంతాలు తొలగిపోయిన వారికి తాత్కాలిక చికిత్సలు చేయించాలని జిల్లా ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా జిల్లాలో ఖాళీగా ఉన్న డెంటల్ డాక్టర్లతో పాటు, మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా డెంటల్ డాక్టర్లను నియమించాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే ఏన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, సిపిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు తదితరులు ఈ టెలికాన్ఫరెన్సుకు హాజరయ్యారు.

# ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండగ కారణంగా హమాలీలు లేరని తెలుసుకొని జిల్లా స్థాయి నుండి ఆదేశాలు లేకుండా కొనుగోలు కేంద్రం స్థాయిలో నిర్ణయాలు తీసుకోవద్దని, తక్షణమే హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. నకిరేకల్ మండలం చెన్నాళగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్కువ తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకురాగా, దానిని గమనించిన జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఈ విషయంలో కొను గోలు కేంద్రం నిర్వాహకులతో పాటు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటిం చిన మద్దతు ధర వచ్చేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురా వడంతో పాటు, శుభ్రంగా ఉండేలా తీసుకురావాలని, కొనుగోలు కేంద్రం వద్ద వచ్చి ధాన్యాన్ని ఆరబెట్టుకోకుండా వారి పంట పొలాల వద్ద, లేదా ఇళ్ల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకుని తీసుకొచ్చే విధంగా అవగాహన కల్పిం చాలన్నారు. ఆర్జాలబావి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండగ, హమాలీల సమస్య తదితర కారణాలతో ధాన్యం కొనుగోలు నెమ్మదిగా సాగుతూ ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆర్జాలబావి కొనుగోలు కేంద్రంలో 16 వేల క్వింటాళ్ల ధాన్యం ఉందని తెలుసుకొని రోజుకు 4000 క్వింటాళ్ల చొప్పున ధాన్యాన్ని కొని తరలించే విధంగా స్థానిక ఆర్డిఓ అక్కడే ఉండి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సరైన తేమశాతంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు వస్తే కొనుగోలు కేంద్రాల వద్ద వారు వేచి ఉండాల్సిన అవసరం లేదని, అలాగే ఎట్టి పరిస్థితుల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఉంచవద్దని వెంటనే పంపించాలని నిర్వాహకులతో చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సౌకర్యాలతో పాటు లారీలను, హమాలీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు ధాన్యం అమ్మే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయా కేంద్రాల వారిగా తగు ఆదేశాలను జారీ చేస్తామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయ వచ్చని ఆమె స్పష్టం చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# బుద్ధవనం పరిసరాల్లో స్టార్ హోటల్ నిర్మాణం వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రికి, దాజికి వివరించారు. నాగార్జునసాగర్, బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుండి బౌద్ధులు ఇక్కడికి వస్తారని, ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుండి ఎక్కువ మంది వస్తారని, వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని, అప్పుడు ఇంకా ఇతర దేశాల నుండి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు, విజయ విహార్‌లో ఉన్న స్థలం వివరాలు, అలాగే నాగార్జున సాగర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. అనంతరం మంత్రి, దాజితో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపస్యన ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను, ఇతర ప్రదేశాలను పరిశీలించారు. ఆ తర్వాత స్థానిక నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. నాగార్జున సాగర్ ను అభివృద్ధి చేసేందుకు, ప్రత్యేకించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యటకశాఖ తరఫున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధవనం చూడడానికి ప్రపంచంలోని ఇతర దేశాల నుండి ఆషియా దేశాల నుండి ఎంతోమంది భౌద్దులు, ఇతరులు వస్తున్నారని,ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా సౌకర్యాలను కల్పించేందుకు, ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లో వాటర్ స్పోర్ట్స్ ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ సమీపంలో ఉన్న రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాజితో కలిసి సందర్శించినట్లు తెలిపారు. స్టార్ హోటల్, వాటర్ స్పోర్ట్స్ తో పాటు, ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, నాగార్జున సాగర్‌తో పాటు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. అంతకుముందు విజయ్ విహార్‌లో స్థానిక శాసనసభ్యులు కే.జయవీర్ మాట్లాడుతూ, నాగార్జున సాగర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రత్యేకంగా కృష్ణానది సమీపంలో కొండలు ఉండడం,ఇక్కడ పరిసరాలు ,బుద్ధవనం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉందన్నారు. వీరి వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం.డి.ప్రకాష్ రెడ్డి,ఓ.ఎస్. డి.సూధన్ రెడ్డి, బుద్ధిష్ట్ కన్సల్టెంట్ ఏమని శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్, ఇంచార్జ్ శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌తో పాటు పెద్దవూర మండల రెవెన్యూ అధికారులు, స్థానిక పోలీసులు తదితరులు వీరి వెంట ఉన్నారు.

# “డా.బెల్లి యాదయ్యకు రేపే సత్కారం

## ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ప్రముఖ కవి రచయిత నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య సాహిత్య పరామర్శ– అభినందన కార్యక్రమం నకిరేకల్ లోని వినాయక ఫ్యాంక్షన్ హాల్‌లో ఆదివారం జరుగనుంది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మె ల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. సుప్రసిద్ధ ప్రజారచయిత కే దేవేంద్ర, తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి, డాక్టర్ కే.సురేందర్ రెడ్డి ఆత్మీ య అతిథులుగా విచ్చేస్తున్నారు. సభా సన్నాహక కార్యక్రమాన్ని ఉద్దేశించి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా రచనలు చేస్తూ తెలుగు సాహిత్యంలో ‘నేను గొర్రెల్ని కాస్తుంటాను, బోధివృక్షం, మా ఊరు అట్లా లేదు, పాఠాంతరం, విభాజకం, తర్జుమా వంటి అరుదైన రచనలు చేసి ఆధునిక వచనకవిత్వం మీద ప్రభావశీలముద్ర వేసిన డా. బెల్లి యాదయ్య నకిరేకల్ వాసికా వడం, ఇక్కడే డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులుగా పనిచేస్తూఉండడం నకిరేకల్ నియోజక వర్గానికి గర్వకారణమని, ఇప్పటికే పద్నాలుగు రాష్ట్ర స్థాయి పురస్కా రాలు అందుకున్న డా.బెల్లి యాదయ్యను మనం సత్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిస్థాయి కలిగివుండి గ్రామీణప్రాం తాల్లో విద్యాప్రమాణాలను పెంపొందించేందుకు డా.బెల్లి యాదయ్య మూడున్నర దశాబ్దాలుగా కృషిచేస్తున్నారని,’చదువుల కల, పిల్లలకేం కావాలి పిల్లలేం కావాలి ‘వంటి అభ్యసన గ్రంథాలు యాదయ్య బోధనారంగ కృషికి నిదర్శనమన్నారు. సభా నిర్వాకులు ఎం.విప్లవ్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం రోజంతా జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమంలో డా.బెల్లి యాదయ్య రాసిన ఆరు కావ్యాలపై ఆరుగురు పరిశోధకులు పరామర్శ ప్రసంగాలు చేస్తారన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతలు తగుళ్ళ గోపాల్,పల్లిపట్టు నాగరాజు జిల్లాలోని కవులు రచయితలు, విద్యావేత్తలు విచ్చేస్తున్నారని, డా.బెల్లి యాదయ్య మిత్రులు, విద్యార్థులు, పరిశోధకులు సభకు హాజరుకావాలని సభా నిర్వహణ కమిటీ కన్వీనర్లు సురేందర్ శివశంకర్ కోరారు.

# అమెరికా సామ్రాజ్య వాదం ఖండించాలి

## సిపిఎం రాష్ట్ర నాయకుడు కందుల అశోక్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధ విధానాలను ఖండిస్తూ క్యూబా ప్రజలకు అండగా నిలబడదామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు జాతీయ కమిటీ పిలుపుమేరకు నలగొండ పట్టణం సుభాష్ విగ్రహం దగ్గర నుండి సంఘీభావ ర్యాలీ నిర్వహించి ప్లే కార్డులతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గత 31 సంవత్సరాల నుండి క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్దిక వాణిజ్య, ఆర్దిక దిగ్బంధనానికి ముగింపు పలకాలని అత్యధిక మెజారిటీతో తీర్మానం ఆమోదించడం జరిగింది. అమెరికా సామ్రాజ్యవాద పెత్తనం మూలంగా క్యూబా అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటుందని తెలిపారు ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్య చిచ్చు పెడుతూ యుద్ధ వాతావరణం కల్పిస్తుందని అన్నారు క్యూబా మీద అమెరికా ఆంక్షలు విధించడం ద్వారా ప్రస్తుతం ఉన్న వ్యవసాయ యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం నూనెలు మరియు లూబ్రికేంట్ల కొరత ఎరువులు మరియు పురుగు మందుల కొరత తన్నులకొద్దీ ఉత్పత్తులను శీతలేకరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాల వల్ల ఆహార ఉత్పత్తి తగ్గింది ఈ దిగ్బంధనం వల్ల సహకార సంఘాలు మరియు రైతులు వాడే యంత్రాల కోసం విడిభాగాలు ట్రాక్టర్లు హార్వెస్టర్లు మరియు ఇతర రవాణా సాధనాలు అందుబాటులో లేక వ్యవసాయం స్తంభించిపోయినది అలాగే సాగులో లేని భూమిని ఉత్పత్తికి ఉపయోగించేందుకు వాడే ముడి పదార్థాలు లేక ఇతర ఉత్పత్తులు నిలిచిపోయాయి క్యూబా నేడు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది దాదాపు మొత్తం ద్వీపంలోని 11 మిలియన్ల జనాభాలో 10 మిలియన్ల ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది అమెరికా ఈ దిగ్బంధనం యొక్క ప్రధాన లక్ష్యం ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే ప్రజలు వారి అధికారాలకు వ్యతిరేకంగా తిరగబడతారని దుష్టపన్నాగం పన్నిన అమెరికా ఆశలు అడియాశలు చేస్తూ క్యూబా ప్రజలు ప్రజలు తట్టుకొని అమెరికాకు వ్యతిరేకంగా నికరంగా నిలబడరని అన్నారు అమెరికా సామ్రాజ్యవాద నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం క్యూబాకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, పోలే సత్యనారాయణ, కత్తుల యాదయ్య, కోట్ల అశోక్ రెడ్డి, కందుల అశోక్, నోముల యాదయ్య, వేముల వెంకన్న, శంకర్, కొత్త అశోక్, బొల్లు రవీందర్, ఆవుల గిరి, బొడ్డుపల్లి సైదులు నిరసనమెట్ల వెంకన్న, నరసింహ చంద్రం యాదయ్య సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ఉద్యోగి మృతి



చివ్వేంల, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని వట్టి ఖమ్మంపాడు గ్రామం సర్వీస్ రోడ్డులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తుమ్మల పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన వెడమర్తి నాగరాజు (26) అత్తగారింట్లో పండగ జరుపుకొని తన స్వగ్రామానికి తిరిగి వెళుచుండగా మార్గం మధ్యలో వట్టి ఖమ్మం పహాడ్ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లో వడ్ల రాసిన తప్పించబోయి డివైడర్ను ఢీకొట్టుగా అతను బండితో సహా రోడ్డుపై పడి తలకు ఇతర చోట్ల గాయలై అక్కడికక్కడే మృతి చెందాడు తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు అదనపు ఎస్సై సంకరత్నం కేసు నమోదుచేసి దర్యాప్ చేస్తున్నారు మృతునికి 8 నెలల క్రితం వివాహమైనది తల్లిదండ్రులు ఒక చెల్లి ఒక తమ్ముడు ఉన్నారు.

# దిర్శించర్లలో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కింద పడి మృతిచెందిన సిపిఐ సానుభూతి పరుడు ఉదర నాగరాజు (సిపిఐ నాయకుడు ఉదరవెంకన్న తమ్ముడు) పార్థివ దేహం పై సిపిఐ నాయకుడు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రాజు వెంకట్, పరికే భరత్ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇసుకను అందించాలి

## భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు డిమాండ్ స్థానిక ఎమ్మార్వోకి వినతి పత్రం




గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మికులు వివిధ ఇంటి నిర్మాణ పనులు పనిచేస్తున్నారు గత పది సంవత్సరములుగా ఇసుక ఆంక్షలుతో పనులు ఆగిపోవడంతో మధ్యతరగతి వారు ఇండ్లు కట్టుకునే పరిస్థితి లేక పనులు దొరక్క పోరా నిర్మాణ కార్మికులు కరు వు పరిస్థితుల్లో ఉన్నారు. ఈ విషయమై స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు భవన నిర్మాణ సిఐటియు వారు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సహే కార్యదర్శులు వినతి పత్రాన్ని తాసిల్దారుకు అందించారు ఇసుకఎలాంటి ఆంక్షలు లేకుండా అందించాలని భవన నిర్మాణరంగం కోలారిపోతుందని కనీసం చేసుకోవడానికి పని కూడా లేకుండా పోతుందని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగూరి ఉపేందర్ అధ్యక్షులు ఎన్ నరహరి ప్రధాన కార్యదర్శి మండల కన్వీనర్ జంజనాల కోటేశ్వరరావు ఎస్కే సైదా కోడి గురవయ్య ఆరోల్ల బిక్షం నోముల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# మాల్ మార్కెట్లో బెంగుళూరు కొత్తరకం వంకాయలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్ కూరగాయల మార్కెట్లో కొత్త రకం బెంగళూరు వంకాయలు రావడంతో కొనుగోలుదారులు కేజీ.50 రూపాయలకు తీసుకున్నారు. మాల్ వ్యవసాయ మార్కెట్లో ఉన్న పంగనూరు. పుల్లయ్య కూరగాయలు దుకాణంలో ఇవి లభిస్తున్నాయి.

# బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కళ్లెం కృష్ణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కళ్లెం కృష్ణ నియామకం అయ్యారు. ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణను రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. తన ఎన్నికకు సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు టి.వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణ మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. బీసీలందరిని ఐక్యం చేసి, బీసీలకు రావాల్సిన వాటాపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వెల్లడించారు. బీసీలంతా ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమన్నారు.

# ఘనంగా డివైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కల్వకుంట్ల గ్రామంలో గ్రామశాఖ కార్యదర్శి కట్ట చిన్న లింగస్వామి ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి హాజరై మాట్లాడుతూ 1980వ సంవత్సరంలో ఏర్పడినటువంటి డివైఎఫ్ఐ యువజన సంఘం నిరంతరం విద్య, ఉపాధి కొరకై, నిరుద్యోగ సమస్యల మీద నిరంతరం పని చేస్తుందని ఆయన కొనియాడారు.భారత దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ ఆశయాలతోటి, భగత్ సింగ్ కలలుగన్న నవభారత నిర్మాణం కోసం డివైఎఫ్ఐ నిరంతరం పనిచేస్తుందని అన్నారు.ఆ దిశగా యువత కలిసి వచ్చి సమ సమాజ స్థాపన కోసం చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రకటించినటువంటి ఇందిరమ్మ కమిటీలను సమన్వయపరిచి ఎలాంటి అవినీతికి తోడు లేకుండా ఇందిరమ్మ కమిటీలు గ్రామాల్లో పని చేసే విధంగా అధికారులు, నాయకులు చర్య తీసుకోవాలని సూచించారు. రాజకీయ లబ్ధి కోసం కాకుండా, ఇలాంటి రాజకీయాలకు చోటు లేకుండా నిజమైనటువంటి పేదలను గుర్తించి గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కట్ట ఆంజనేయులు, సీనియర్ నాయకులు పగిళ్ల మధు,చికూరి బిక్షం, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, కుక్కల మహేష్,సహాయక కార్యదర్శి చేకూరి ప్రేమ్ సాగర్, కమిటీ సభ్యులు శివ, బొందు శివ, పగిళ్ల సాయి తేజ,గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.




# బొబ్బిలి నర్సింహా రెడ్డి దంపతులకు నివాళులు అర్పించిన మంత్రి, ఎమ్మెల్యే



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన అడ్వకేట్ బొబ్బలి నర్సింహారెడ్డి – సరోజని దంపతులు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీఎంస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దైద రవీంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ కౌన్సిలర్ గాజుల సుకన్య తదితర నాయకులు నివాళులు అర్పించారు.

# సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మునగాల, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో ఈనెల మూడో తారీఖున యాదవ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కాంచాని కృష్ణమూర్తి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని గణపవరం ఎక్స్ రోడ్లో సదర్ సమ్మేళన గోడ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. యాదవ కులస్తులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ సదర్ సమ్మేళన కార్యక్రమంలో దున్నపోతుల సైఆటలు ఎంతో చూడముచ్చటగా ఉంటాయని ఈ విన్యాసాలను తిలకించేందుకు మండల వ్యాప్తంగా ఉన్న యాదవ కులస్తులు, పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు లింగయ్య, గోపి, లక్ష్మీనారాయణ, వెంకన్న, విజయ్, కృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీను పాల్గొని జెండా ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశంలో 1920లో ఏర్పడిన ఏఐటియుసి స్వాతంత్ర ఉద్యమం లోనూ, కార్మికుల సమస్యల పరిష్కారంలోనూ అలుపెరుగని పోరాటం చేసింద న్నారు. జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులు ఏటీయు సిలో చేరి ముందుకు తీసుకెళ్లారని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం చేయడంలో ఏఐటియుసి కీలకపాత్ర పోషించిందని తెలిపారు. ఈనెల 10న కోదాడలో నిర్వహించే బీహార్ వలస కార్మికుల సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వీరశేఖర్ రెడ్డి, రాఘవరెడ్డి, మహేష్, గురు స్వామి, కరుణాకర్ పాల్గొన్నారు.

సూర్య



# తెలంగాణ ప్రజలను మోసం చేయడం కోసమే కేటీఆర్ పాదయాత్ర

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణలో కేటీఆర్ పాదయాత్ర చేస్తానని చేసిన ప్రకటన పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం రోజు యాదగిరిగుట్టలో మాట్లాడుతూ కేటీఆర్‌కు పాదయాత్ర చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. అసలు పాదయాత్ర చేయమని ఆయనని అడిగింది ఎవరు అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు యాత్రలు కేసీఆర్, కేటీఆర్ చేయలేదన్నారు. కేసీఆర్ పధియేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండి జిల్లాల పర్యటనకు వెళ్లలేదన్నారు. బస్సు వేసుకొని వస్తానని బడాయి కబుర్లు చెప్పడం తప్ప ఏ నాడు ప్రజల దగ్గరకి వెళ్లలేదన్నారు. అధికారం పోగానే ఇప్పుడు నీకు, నీ అయ్యకు యాత్రలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. మా ప్రజా ప్రభుత్వం వచ్చిన కొద్దిరోజులకే ప్రజావ్యతిరేకత అంటు పాదయాత్ర చేస్తానని అంటున్నవా సిగ్గుండాలి కేటీఆర్ అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉండాలని జనం మిమ్మల్ని ఇంట్లో కుర్చీ పెడితే మీ అయ్య ఫామ్ హౌస్‌లో పడుకు న్నడు. ముందు మీ అయ్యను పామ్ హౌస్ యాత్ర నుంచి బయటకు తీసుకొని రా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేశామని, ఇందిరమ్మ ఇళ్ల ఇస్తున్నాము, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాం, మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఐదు వందలకే గ్యాస్ అందిస్తున్నామన్నారు ఇవి ప్రజాలలు తెలుపెందుకు మాత్రమే పాద యాత్రచేయలన్నారు. కానీ తెలంగాణా ప్రజలను మోసం చేసేందుకు డ్రామారావుని పాదయాత్ర అవసరం లేదన్నారు. మీరు అధికారంలో ఉన్నపుడు కనీసం ఒక్క రోజు కూడా ప్రజలను పలుకరించే దిక్కు లేదన్నారు. కేటీఆర్ పాదయాత్ర అంటు అప్పుడే జనాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నవా అని మండిపడ్డారు. నువ్వు పాదయాత్ర ప్రకటన ఎందుకు చేశావో ప్రజలందరికి తెలుసన్నారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ నాయకుడిని నేనే, ప్రతిపక్షహెూదా నాకే రావాలని అని చెప్పుకోవడానికే పాదయా త్ర చేస్తున్నట్లు కొత్త కథ కట్టావా అని అన్నారు. హరీష్ రావును కంట్రోల్ చేయడం కోసమే ఎత్తులు వేస్తున్నావని, మీ పాదయాత్ర ఐడియాలు ప్రజలపైన ప్రేమతో కాదు.. హరీష్ రావు పైన ఉన్న ద్వేషంతో అని కుండ బద్దలు కొట్టారు.రేవంత్ రెడ్డి లాగా, బట్టివిక్రమార్క లాగా ప్రజల కోసం పాదయాత్ర చేస్తే జనం నీరాజనాలు పడుతారన్నారు. పనికి మాలిన ఆలోచనలు ఆపి బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రపోషించండి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మండిపడ్డారు.

# సమాజ సేవకు పదవి విరమణ ఉండదు

కోదాడ, మేజర్‌న్యూస్ : ఉద్యోగానికి మాత్రమే పదవి విరమణ ఉంటుందని సమాజ సేవకు ఉండదని పలువురు శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు అన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి డోర్నిస్ పదవి విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని డోర్నిస్ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు నిరంతరం కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో నిత్య ఆదరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కట్టే బోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్, చామర్తి బ్రహ్మం, రామినేని సత్యం, బొడ్డు వీరయ్య, మట్టపల్లి రావు, నక్క శంకర్, చంద్రం, పొట్ట జగన్మోహన్ రావు, కేతిరెడ్డి రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోవర్ధన్, హరిప్రసాద్, ప్రభాకర్, వెంకట్రాంరెడ్డి, కస్తూరి రాములు, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.



# కుంభం రాములు చిత్ర పటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కుర్మెడ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశేలం గౌడ్ తండ్రి కుంభం రాములు గౌడ్ ప్రధమ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ రాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు గౌడ్ మరణం పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. ఆయన వెంట మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశేలం గౌడ్, పులిరాజ్, మహేష్ తదితరులు ఉన్నారు.

# కుటుంబ యజమానుల వివరాలను సేకరించాలి

## కలెక్టర్ హనుమంతరావు





మోత్కూర్, మేజర్‌న్యూస్ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో హౌస్ లిస్టింగ్‌లో భాగంగా కుటుంబ యజమానుల వివరాలను సేకరించాలని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు. శుక్రవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 12వ బ్లాకు అంగడి బజారులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేస్తున్న వివరాలను పరిశీలించడంతోపాటు, స్థానిక తహశీల్దార్ కార్యాలయం, మార్కెట్ యార్డు లోని ధాన్యం కొనుగోలు కేంద్రం, అంగన్ వాడి కేంద్రములను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేకు సంబంధించి స్టిక్కర్లను ఇంటికి అంటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను సరుకులను పరిశీలించారు. మెనూ పాటించాలని తెలిపారు. కుల సర్వేను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం ను కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎం.కృష్ణారెడ్డి, తహశీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రభుత్వ విప్ ఐలయ్య విదేశీ పర్యటన



రాజాపేట,మేజర్‌న్యూస్ : విదేశీ పర్యటన ముగించుకుని గురువారం స్వదేశానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంజ నరేష్, నాయకులు పాండవుల భాను ప్రకాష్, బల్ల మహేష్,రేగు సిద్ధులు, గౌటే లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ చండూరు పట్టణ అధ్యక్షుడిగా నల్ల సత్యనారాయణ గౌడ్



చండూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చండూరు పట్టణ అధ్యక్షుడిగా నల్ల సత్యనారాయణ గౌడ్ నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ గాంధీభవన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తూ పార్టీ బలోపేతం కోసం తన వంతు సహాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. నామీద ఎంతో నమ్మకంతో ఈ పదవి బాధ్యత అందజేసిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృతజ్ఞతతో అందర్నీ కలుపుకొని పార్టీ కార్యక్రమాల్లో కొనసాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్‌కి, సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహకి, మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు రావిరాల రాజేంద్రప్రసాద్‌కి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతో నాచు తొలగింపు

తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో రాజవరం మేజర్‌లో నీటి ప్రవాహానికి అడ్డంగా పెరిగిన నాచు గుర్రపు డెక్కల ఆకు పెరగడం రైతుల ద్వారా తెలుసుకుని పొట్ట దశలో ఉన్న వరి పంటలకు నీరు అందించాలనే లక్ష్యంతో స్థానిక శాసన సభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి ఆదేశాల మేరకు హాలియ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, రాజవరం మాజీ ఎంపీటీసీ నెమలి శ్రీధర్ రెడ్డి ఆద్వర్యంలో నాచు తీత పనులు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ శరీఫుద్దిన్, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షుడు నాగేండ్ల భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అక్రం, గోపి తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి ఆలయంలో స్వాతి పూజలు

## గిరి ప్రదక్షణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. నారసింహుని జన్మనక్షత్రం సందర్భంగా శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శత కలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు, పెరుగుతో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాదాద్రి ఆలయంతోపాటు అనుబంధ ఆలయంలో కూడా యధావిధిగా ఉత్సవాలు నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, ఆలయ ఈవో భాస్కర్ రావు, డీఈఓ డి.భాస్కర్ శర్మ, ఆలయ సిబ్బంది, స్థానికులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణ చేశారు. హైదరాబాద్ భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్‌కు చెందిన దాదాపుగా రెండువేల మంది బృందం సభ్యులు భక్తి గీతాలు, భజనలు సంకీర్తనలు ఆలపించారు.

# టిటిడి బోర్డు సభ్యులుగా నన్నూరి నర్సిరెడ్డి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కమిటీ సభ్యులు మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నన్నూరి నర్సిరెడ్డి ఎన్నికైనారు. నన్నూరి నర్సిరెడ్డి పిజీ చదివే క్రమంలో విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్‌లో కీలకంగా వ్యవహరించారు. నన్నూరి నర్సిరెడ్డి టిటిడి బోర్డు సభ్యులుగా ఎన్నికైనందున మండలంలోని నాయకులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## నన్నూరి నర్సిరెడ్డిని కలిసిన కసిరెడ్డి శేఖర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ నుండి టిటిడి బోర్డు మెంబెర్‌గా ఎన్నికైన నన్నూరి నర్సిరెడ్డిని కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేసిన నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కన్వినర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ వాణిజ్య సెల్ అధ్యక్షులు దుర్గారావు.

# అంగడి స్థలంలో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

## ప్లానింగ్ లేకుండానే వాటర్ ట్యాంకుల నిర్మాణం

### జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని అంగడి స్థలంలో ఎలాంటి ప్లానింగ్ లేకుండా మున్సిపల్ అధికారులు కట్టే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను వెంటనే నిలిపివేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. గతంలో ఎలాంటి ప్లానింగ్ లేకుండానే అంగడి స్థలంలో మిషన్ భగీరథ నీటి ట్యాంక్ కట్టారని,మళ్లీ అదే స్థలములో రెండవ నీటి ట్యాంక్ కట్టి అభివృద్ధికి ఉపయోగపడే స్థలాన్ని పనికిరాకుండా చేయడం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్లాన్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగడి స్థలము చిన్నగా ఉన్నందున ప్రస్తుతం మున్సిపల్ ఆఫీస్ నిర్మాణం జరిగే స్థలంలో గొర్రెల మేకల సంతను పెట్టారని అన్నారు.ఇంత తెలిసిన మున్సిపల్ అధికారులు మళ్లీ అదే అంగడి సంతలో రెండవ ట్యాంక్ నిర్మాణం చేయడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రజలందరూ ఆందోళన చెందుతున్న సందర్భంలో ప్రజా వైద్యశాల తిరుమలగిరి నందు హరితహారం మొక్కలు నాటిన స్థలంలో కూడా మరో వాటర్ ట్యాంక్ కట్టి ఆ స్థలాన్ని నిర్వీర్యం చేయడం చాలా బాధాకరం అని అన్నారు. ఈ స్థలము ప్రజా వైద్యశాల భవిష్యత్తులో 50 పడకల ఆసుపత్రి చేయాలంటే ఈ స్థలాన్ని ఉపయోగించుకోవచ్చు కానీ అక్కడ నీటి ట్యాంక్ కట్టడం వల్ల భవిష్యత్తులో 50 పడకల ఆసుపత్రి కట్టడానికి స్థలం సరిపోదని అన్నారు.ఇదంతా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ప్రకారం అభివృద్ధి చేయడం లేదని దీనివల్ల భవిష్యత్తులో ప్రభుత్వ స్థలం దొరకక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులకు గుర్తు చేశారు. తిరుమలగిరిలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన టౌన్ ప్లానింగ్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకానీ ప్లానింగ్ లేకుండా మున్సిపాలిటీ స్థలాలు వృధా చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు మానుకోకపోతే మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరినీ కలుపుకొని ఈ సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు.

# చెవిటి వెంకన్న యాదవ్‌ను సన్మానించిన నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా నియమితులైన డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువ జన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి దేవరకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిబాబా పై వచ్చే దుష్ప్రచారాలను నమ్మకండి

## శ్రీ శిరిడి సాయి భక్త ఐక్యవేదిక



చింతపల్లి, మేజర్‌న్యూస్ : విశ్వవ్యాప్తంగా ఉన్న కోటాన్ కోట్ల ఉన్న శ్రీ శిరిడి సాయి భక్తులు, శ్రీ షిరిడి సాయిబాబా పై సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే దుష్ప్రచారాలను, విద్వేషపూరిత ప్రకటనలు నమ్మకండి అని శ్రీ షిరిడి సాయి భక్త ఐక్య వేదిక సభ్యులు మంచికంటి. ధనంజయ గుప్తా అన్నారు. దిల్సుఖ్‌నగర్ దేవాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. నవంబర్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి శిరిడి సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ, వివిధ దేవాలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మాడుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశాడు. అనంతరము ఆయనకు శాలువాలు పుష్పగుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, కోట మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, చిలివేరు బాల నరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, నోముల మాధవరెడ్డి, కర్నాటి అంజమ్మ, మునుకుంట్ల బాలచంద్రం, ఐతరాజు బిక్షపతి, జినుకల యాదగిరి, తంతరపల్లి వెంకటేష్, పీసర్ల మహిపాల్ రెడ్డి, గోడల ప్రభాకర్, తంగెళ్ల దశరథ, రాజేందర్, రవీందర్ రెడ్డి, చింత కింది కిరణ్, సీత శ్రవణ్, శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్, పరమేష్ పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే పై శిక్షణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యూమరెటర్లకు, సూపర్వైజర్లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లాలునాయక్ మాట్లాడుతూ 54 అంశాలతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు. మండలంలో సర్వే నిర్వహించేందుకు 92 మంది ఎన్యుమరెటర్లు మండల వ్యాప్తంగా ఉన్న 13,100 హౌస్ హోల్డ్స్‌లో సర్వే నిర్వహిస్తారని, వారిపై పదిమంది సూపర్ వైజర్లు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ రవి, ఏపిఓ రవి, ఎంపిఓ సంజీవ్, ఏపిఎం అజయ్ నాయక్, ఇరిగేషన్ ఏఈ లింగయ్య, ఆర్డబ్లూఎస్ శ్రీనివాస్, వివిధ విభాగాల నుండి ఎంపిక చేసిన ఎన్యుమరెటర్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, మాజీ సర్పంచ్‌లు సీనియర్ నాయకులు కాకులవరం అశోక్ రెడ్డి, బీమనపల్లి గోపాల్ రెడ్డి, దండేటి కార్ అంజయ్య, నున్సవత్ బిచ్య నాయక్, ఐతపాక జంగయ్య,మాజీ ఎంపీటీసీ వెంకటపేట బాలయ్య, డైరెక్టర్ పగడాల లింగయ్య, మైనారిటీ సెల్ నాయకులు ఇబ్రహీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడాల ఆల్వాల్ రెడ్డి, గొట్టిముక్కుల దేవేందర్, పంతంగి సుధాకర్, పగడాల యాదయ్య, పొనుగోటి శేఖర్, మారనేని ప్రశాంత్, సిలువేరు యాదయ్య, పులిమామిడి నర్సిరెడ్డి, కమ్మగూడ అనిల్, దుబ్బ మల్లేష్, కోలుకులపల్లి శంకర్, పొట్టిపల్లి చారి, తదితరులు పాల్గొన్నారు.

***మునుగోడు :*** భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను



గురువారం మండల కేంద్రంలోని మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ సర్పంచ్‌లు పాలకూరి యాదయ్య గౌడ్, మిర్యాల వెంకన్న, మాధగోని రాజేష్ గౌడ్, కుంభం చెన్నారెడ్డి, నిమ్మల స్వామి, జెనిగల సైదులు, బుడిగపాక రవి, మునుకుంట్ల పరమేష్, గోపగాని పాపయ్య, కందుల అశోక్, ఏపూరి యాదయ్య పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు గురువారం దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు.సాయంత్రం సంధ్యా దీపారాధనలను ప్రారంభించి ఇంటి ఆరు బయట ప్రాంగణాలలో వరసగా దీపాలను వెలిగించి దీపపు కాంతుల నడుమ చిరునవ్వులు నవ్వుతూ, కేరింతలు కొడుతూ బాణాసంచాలను కాల్చి దీపావళి కాంతుల సంబరాలను జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు,భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

***రామన్నపేట :*** దీపావళి పండుగను మండల కేంద్రంలో మండలలోని వివిధ గ్రామాలల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రజలు తమ తమ ఇంటిలో మామిడి తోరణాలు పూలతో అలంకరించుకోని, కుటుంబం సమేతంగా వ్రతాలు పూజలు నోములు జరుపుకున్నారు. గ్రామాల్లో ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలు పెద్దలు టపాసులు కాల్చి దీపావళి పండుగ ఘనంగా జరుపుకున్నారు.

***రెయిన్‌బో స్కూల్లో దీపావళి వేడుకలు***

***చింతపల్లి :*** చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర నగర్ లోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ .కాజ నవాజ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ .కాజా నవాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన సంప్రదాయాలను గౌరవించుకుంటూనే, పండుగలు నిర్వహించుకోవాలని ఆయన అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ .వీరేశం ,అధ్యాపకులు శంకర్ ,సత్యనారాయణ, నరసింహ, పీఈటి .రమేష్, కలమ్మ, సుధా, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### రేపు జరిగే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల

# మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

## ధర్మసమాజ్ పార్టీ దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సైదులు

దామరచర్ల, మేజర్‌న్యూస్ : ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఆదిభట్లలో జరిగే కార్యకర్తల మహా సమ్మేళనన్ని విజయవంతం చేయాలని దామరచర్ల మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం కోసం అగ్రకుల రాజకీయాలపై తిరుగుబాటు చేయటానికి 2023 మార్చి15న డాక్టర్ విశారదన్ మహారాజ్ ధర్మ సమాజ్ పార్టీని స్థాపించడం జరిగింది స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అయితున్న గాని అణగారిన వర్గాల ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు మౌలిక సదుపాయాలు ఎక్కడ అందటం లేదన్నారు. మహా సమ్మేళనం తర్వాత భారీ సామాజిక పోరాటానికి పార్టీ సిద్ధమవుతుందని తెలిపారు అణగారిన వర్గాల ప్రజల జీవితాలు మార్చుడానికి ధర్మ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో జన్మించింది అన్నారు అందుకని పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్తు కోసం ధర్మసమాజ్ పార్టీ మహా సమ్మేళనన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు మాతంగి మల్లికార్జున్ కలిమెళ్ళ రామ్ కుమార్ గంధం దేవేందర్ ఈట నరేష్ గంధం ప్రతాప్ గోపాల్ వెంకటేష్ లక్ష్మణ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటింటి సమగ్ర సర్వే

## తహసిల్దార్ కృష్ణయ్య

చివ్వేంల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా పూర్తిచేయాలని తహసిల్దార్ కృష్ణయ్య ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రములోని రైతు వేదిక వద్ద మీటింగ్ హాలులో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర సర్వేలోని ప్రశ్నలు, సమాధానాల గురించి వివరించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ మండల యంత్రాంగం సమన్వయంతో సర్వేను విజయవంతం చేయాలన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేవిధంగా బ్లాక్ మ్యాప్‌లను అప్‌డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలు ఎంపీడీఓ సంతోష్, ఎంపీఓ దయాకర్, ఏపీఎం సైదయ్య, ఎంఈఓ కళారాణి, ఏపీవో నాగయ్య, సూపర్వైజర్లు మండల స్థాయి ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి

మునుగోడు, మేజర్‌న్యూస్ : గత కొన్ని సంవత్సరాలుగా బస్సు సౌకర్యం అనేది కల్వకుంట్ల గ్రామానికి చిరకాల కోరికగా మిగిలిపోయిందని, గ్రామానికి ఇలాంటి షరతులు లేకుండా బస్సు సౌకర్యం కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుదవారం రాత్రి కల్వకుంట్ల గ్రామంలో డివైఎఫ్ఐ గ్రామ శాఖ ఆరవ మహాసభ కట్ట ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్సు గురించి అనేకమార్లు అధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. అలాగే ధర్నాలు, రాస్తారోకోలు చేసినప్పుడు అధికారులు స్పందించి రహదారి పర్యవేక్షణను చేయడం జరిగుతుందన్నారు. గతంలో కల్వకుంట్ల నుండి వెల్మకన్నె వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గత పాలకులు హామీ ఇచ్చి నెరవేర్చలేకపోవడం జరిగిందని విమర్శించారు. గ్రామాలలో వీధి లైట్లు కూడా పూర్తిస్థాయిలో వెలగడం లేదన్నారు. గ్రామ సమస్యలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్. అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా బొందు అనిల్, కట్ట లింగస్వామి, సహాయక కార్యదర్శులుగా బొందు నవీన్, చేకూరి ప్రేమ్ సాగర్, కుక్కల మహేష్, ఉపాధ్యక్షులుగా కట్ట వెంకన్న, నారగోని పవన్, టి గణేష్, కమిటీ సభ్యులుగా బొందు శివ, పగిళ్ల సాయి తేజ, గౌరీ శంకర్, శివ, విష్ణువర్ధన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ నాయకులు పగిళ్ల మదు, పగిళ్ల పరమేష్, రైతు సంఘం మండల నాయకులు బొందు సుందరయ్య, పగిళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలో నల్లగొండ సభను మాలలు విజయవంతం చేయాలి

## మాల మహానాడు మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి

## చలో నల్గొండ కర పత్రం ఆవిష్కరణ

మునుగోడు, మేజర్‌న్యూస్ : షెడ్యూల్ కులాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 3 ఆదివారం నల్లగొండ చర్లపల్లి బైపాస్ ఎన్ఆర్ఎస్ గార్డెన్ లో జరిగే మాలల ఉద్యోగుల స్వాభిమాన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరిసభ కోరారు.గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు నాయకులతో కలిసి కర పత్రాలను ఆవిష్కరణ చేశారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నల్లగొండలో నిర్వహించే సభకు మునుగోడు మండలం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లపు బాలశివ రాజు,మండల ప్రధాన కార్యదర్శి భేరి రవీందర్,సీనియర్ నాయకులు రెడ్డిమల్ల యాదగిరి,గుంటుక కృష్ణయ్య,మండల నాయకులు పేరుమాల్ల ప్రమోద్ కుమార్,బొల్లు సైదులు,బొల్లు శ్రీను,అన్నిమళ్ళ నాగరాజు, ముచ్చపోతుల శ్రీకాంత్,శిర్గమల్ల రమేష్,దాసరి సాయి కుమార్,బొల్లు పెద్ద శ్రీను,బొల్లు రామలింగయ్య,ఓడిగా కృష్ణయ్య,అద్దంకి అంజయ్య,బొల్లు లింగయ్య,గోలి వెంకన్న,భేరి అంజయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ జన గర్జన సభను విజయవంతం చేయండి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఈనెల మూడవ తేదీన మిర్యాలగూడలో జరగనున్న బీసీ గర్జన సభను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వల్లనే స్వాతంత్రం వచ్చిన ఈ 77 సంవత్సరాల కాలంలో బీసీలలోని అనేక కులాలను ఇంతవరకు పార్లమెంటు మరియు అసెంబ్లీ గడప తాకనివ్వకుండా అగ్రవర్ణాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈబీసీ పేరుతో మన పిల్లల భవిష్యత్తును కూడా నాశనం చేశారని నామినేట్ పోస్టులో కూడా చిప్ప చేతికి ఇచ్చారని అందువల్ల బీసీలు అంతా పోరుబాట పట్టాలని ఆయన కోరారు. 8 దశాబ్దాల భారత స్వాతంత్ర చరిత్రలో బీసీ ప్రజల సంక్షేమం ఎవరికీ పట్టని విధంగా ఉందని బీసీలకు రిజర్వేషన్ పెంచడం చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ బిల్లు లాంటివి ఎవరికి పట్టడం లేదని జనాభాలో 56% బీసీలకు కనీసం50% రాజకీయ రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి పాటుపడాల్సిన పాలకులు కల్లబొల్లి మాటలు చెబుతున్నాయని అందువల్ల భేషజాలు మరిచిపోయి అన్ని వర్గాల బీసీలు ఐక్యమై మూడో తేదీ జరిగే బీసీ గర్జన విజయవంతం చేయాలని ఆయన కోరారు. సంఘం ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా నాయకులు యామిని వీరయ్య సంఘం మండల అధ్యక్షుడు తునికి పాటి మల్లాచారి, యువజన నాయకులు బీసీ నాయకులు తాళ్లూరి రమేష్ తునికి పాటి జగన్నాథచారి చిలకరాజు శ్రీను కొమర్రాజు వెంకట్, గౌడ సంఘం జిల్లా నాయకులు బుడిగే చంద్రయ్య బత్తిని శ్రీనివాస్ యర్రమాద శేఖర్, చంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# టియుటిఎఫ్ జిల్లా మహాసభలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహాసభలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కడెం సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులుగా రాష్ట్ర సహాధ్యక్షులు లచ్చుమల్ల వెంకన్న వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టియు టిఎఫ్ సంఘ అభివృద్ధికి, ఉపాధ్యాయుల శ్రేయస్సుకు మనమందరం నిబద్దులమై పని చేద్దామని అన్నారు.జిఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, గత కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగా నెలసరి ప్రమోషన్స్ చేపట్టాలని, పెండింగ్ డిఏ లు త్వరగా ఇవ్వాలని, పిఆర్ సి ప్రకటించి తక్షణం అమలు చేయాలని,కడెం సోమయ్య,రచ్చు మల్ల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

***టియుటిఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక***

జిల్లా గౌరవ అధ్యక్షులుగా కడెం దాసు, అధ్యక్షులుగా లచ్చుమల్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా కడెం సోమయ్య, సహాధ్యక్షులుగా పంతంగి సత్తయ్య. సంయుక్త కార్యదర్శులుగా మేకల సూరిబాబు, వల్లమల్ల భాస్కర్, కోశాధికారిగా పాల్వంచ హరికిషన్, జిల్లా కార్యదర్శులుగా కుంచం నర్సింహులు, సంగెం రవి, మహిళా ఉపాధ్యక్షులుగా బొల్లెద్దుల అనురాధ,గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### బుర్రు వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో

# ఘనంగా సదరం సమ్మేళనం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో యాదవుల కుల దైవంగా భావించే సదరం సమ్మేళనం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని గూడూరు గ్రామంలో కార్యక్రమం బుర్రు వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో సదరం సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం గూడూరు గ్రామంలో నిర్వహించిన బుర్రు కుటుంబ సభ్యుల తాత ముత్తాతల నుండి వస్తున్న ఆనవాయితీగా పాడి గేదెలు నమ్ముకుని వాటిని పోషించి వాటి నుండి వచ్చిన పాల ఉత్పత్తి లను వివిధ రకాలుగా వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. క్రమంలో ప్రతి ఏటా దీపావళి రోజున ప్రత్యేకంగా సదరం సమ్మేళనం కార్యక్రమం గ్రామంలో ఊరేగింపుగా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ హర్యాన రాష్ట్రానికి చెందిన దున్నపోతులను టోల్ ప్లాజా నుండి గూడూరు గ్రామం కొరకు ఊరేగింపుగా ప్రదర్శించి చివరగా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. యాదవ నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్రు రాజు యాదవ్,కుటుంబ సభ్యులు, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం

# వన భోజన మహోత్సవం విజయవంతం చేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : కార్తీక మాస వనభోజన మహోత్సవాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నవంబర్ 10వ తేదీన ద్వారకుంట ఇండస్ట్రియల్ ఏరియా వద్ద మామిడి తోటలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ స్థాయిలో జరిగే ఈ వనమహోత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సామాజిక వర్గం సోదరులు హాజరుకావాలని కోరారు. వనభోజన మహోత్సవం ఆత్మగౌరవంతో నిర్వహించుకుని సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గం తోపాటు మేళ్లచెరువు మండలం, పరిసర గ్రామాల్లో నివసించే కమ్మ సహోదరులు కూడా హాజరుకావాలని కోరారు. ఈసమావేశంలో కోదాడ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు, చందూరు వెంకటేశ్వరరావు, నలజాల శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, రావెళ్ల కృష్ణారావు, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, చావ హరినాథ్, భాగం కోటయ్య, లైటింగ్ ప్రసాద్, గద్దె వెంకటయ్య, చుండూరు ప్రసాద్, పొందూరి రమేష్, గోర్తి దినేష్,ముత్తవరపు రామారావు, ముత్తవరపు కోటేశ్వరరావు ,నల్లపునేని కృష్ణారావు, దండా వీరభద్రం, సాదనేని అప్పారావు, ఒక్క వంతుల శ్రీనివాసరావు, గద్దె రఘు, మల్లెల పుల్లయ్య, తాళ్లూరి శేషగిరిరావు, చుండూరి విద్యాసాగర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాస్మోటిక్ చార్జీలు పెంచటం జిల్లా యూటియఫ్ హర్షం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెస్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంపు పట్ల టిఎస్ యుటిఎఫ్ ఐక్యగురుకులాల వేధిక హర్షం వ్యక్తం చేసింది. గత 8 సంవత్సరాల్లో గురుకులాల్లో, జనరల్ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు సమతుల్య పౌష్టిక ఆహారం అందకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం కాస్మెటిక్, మెస్ చార్జీల పెంపుదల పిల్లలకు ఎంతో దోహదం చేస్తుందని అదేవిధంగా గురుకులాల్లో కొనసాగుతున్నటువంటి అశాస్త్రీయమైన టైం టేబుల్ ను విద్యార్థుల దృష్ట్యా మార్పు చేయాలని, సంస్థా గత ప్రతికూల పరిస్థితుల్లో రానున్న శీతాకాలంలో విద్యార్థులు మరింత ఇబ్బందుల మధ్య విధ్యను కొనసాగించడం కష్టం అని భరత్ పయ్యావుల పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ కంఠమామహేశ్వర స్వామి పండుగ వేడుకలు



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రప హాడ్ గ్రామంలో గౌడకుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ కంఠమామహేశ్వర స్వామి పండుగ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులందరూ శ్రీసుర మాంబాదేవి, కంఠమామహేశ్వర స్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు వనదేవతలైన యల్లమ్మ, మైసమ్మ, పోతరాజు దేవతలకు ఘనమైన పూజలు నిర్వహించారు. ముందుగా బోనాలను ఊరేగింపుగా భాజా భజంత్రీలు, భేరీలు, కోలాటాల నడుమ, నృత్యాలు చేసుకుంటూ, పాటలు పాడుతూ తీసుకువెళ్లి, బోనాల చెల్లించి నైవేద్యాలను స్వామివారలకు సమర్పించారు. అనంతరం వనదేవతలైన యల్లమ్మ, మైసమ్మ, పోతరాజులకు యాటపోతులను బలిహరణ చేసి సమర్పించారు. అనంతరం తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, గౌడ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,సంఘ సభ్యులు, ఆయా గౌడ కులస్తుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 3న తెలంగాణ సాహితి సదస్సును జయప్రదం చేయండి

### కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 03 నవంబర్ 2024 ఆదివారం యుటిఎఫ్ భవన్ నల్లగొండలో తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సాహిత్య సదస్సు నిర్వహించబడును. ఉదయం ప్రారంభ సభలో సమాజం – సాహిత్యం అనే అంశంపై ప్రధాన వక్తగా ప్రముఖ సాహితీవేత్త విమర్శకులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఆనందాచారి, విశిష్ట అతిథిగా ప్రముఖ కవయిత్రి డాక్టర్ బండారు సుజాత, అతిథులుగా ఏ.మోహనకృష్ణ తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ బాలసాహితీవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ,ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు పాల్గొంటారు. అనంతరం జరిగే సాహిత్య సదస్సులో ప్రముఖ కవి మునాస వెంకట్, కవి గాయకుడు ఏభూసి నర్సింహ ,ప్రముఖ కవి వేముల వెంకటేశ్వర్లు, రెండవ సమావేశంలో జరిగే సాహిత్య సదస్సులో ప్రధాన వక్తగా ప్రముఖ రచయిత భూతం ముత్యాలు, ఈ సదస్సులో ప్రముఖ కథా రచయిత శీలం భద్రయ్య, ప్రముఖ బాలసాహితివేత్త పుప్పాల కృష్ణమూర్తి, మూడో సమావేశంలో సాహిత్య సదస్సులో ప్రధానవక్తగా ప్రముఖ వాగ్గేయ కారులు సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్, ఉనికి సాహిత్య వేదిక అధ్యక్షులు బండారు శంకర్ పాల్గొంటారు. మధ్యాహ్నం సెషన్‌లో కవి సమ్మేళనం ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య ఆధ్వర్యంలో నిర్వహించబడును. ముగింపు సభలో ముఖ్యఅతిథిగా దాశరథి పురస్కార గ్రహీత వేణు సంకోజు పాల్గొంటారు. తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు నిర్వహించిన కవితల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయబడును. కవితల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంశా పత్రాలు బహుకరించబడును. కావున కార్యక్రమంలో జిల్లాకు చెందిన సాహితీవేత్తలు కవులు రచయితలు డిగ్రీ పీజీ విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయగలరని కోరనైనది.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టుకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : ఎస్‌జిఎఫ్ అండర్ 19 ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. శుక్రవారం హాలియాలో జరిగిన ఎంపిక పోటీల్లో ప్రతిభ కనపరిచి నితిన్, వెంకటేష్, రాఖీ అనే విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 3న మహబూబ్‌నగర్‌లో జరగనున్న కబడ్డీ పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారుక్, పిఈటి శ్రీను అభినందించారు.

# మెస్ చార్జీల పెంపు హర్షనీయం

### ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్

గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణలోని వివిధ సొసైటీల పరిధిలో గల గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంపు నిర్ణయం పట్ల తెలంగాణ మైనార్టీ గురుకుల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల జితేందర్ హర్షం వ్యక్తం చేశారు. తక్కువ మెస్ చార్జీలతో ఇంతకాలం ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఛార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిన అధికారులు

నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్ నియోజకవర్గంలోని ఓటర్ల కొద్ది జాబితాను ఎన్నికల అధికారులు వెల్లడించారు. నకిరేకల్ మండలంలో ని 50, 555 మంది ఓటర్లు. చిట్యాల మండలంలో 47.503 మంది ఓటర్లు. రామన్నపేట మండలంలో 45.034 మంది ఓటర్లు. నార్కెట్పల్లి మండలంలో 43.110 మంది ఓటర్లు. కట్టంగూర్ మండలంలో 37.339 మంది ఓటర్లు. కేతేపల్లి మండలంలో 30.877 మంది ఓటర్లు ఉన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం 2.54.418 మంది ఓటర్లు ఉండగా .1.25.636 పురుషులు ఉన్నారు.1.28779 మహిళా ఓటర్లు ఉన్నారు. 4 ట్రాన్స్ జెండర్ మహిళలు ఉన్నారనీ ఎన్నికల అధికారులు తెలియజేయడం జరిగింది.

# స్లాబ్ పెచ్చులూడుతున్న ఓగోడు ఆరోగ్య ఉప కేంద్రం

నకిరేకల్, మేజర్‌న్యూస్ : గ్రామస్థాయిలో వైద్య సేవలకు కేంద్రాలుగా ఉండే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల స్లాబులకు పెచ్చులూడుతూ శిథిలావస్థకు చేరాయి. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా నకరికల్లు మండలం ఓగోడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి ఉన్న స్లాబ్‌కు సిమెంట్ పెచ్చులూడుతూ ఎవరి మీద పడతాయో అర్థం కాక రోగులు ఇబ్బంది పడుతున్నారు.దీంతో అక్కడ ఉన్న వైద్య సిబ్బందికి కూడా అవస్థలు తప్పడం లేదు. అక్కడ ఉన్న రోగులు మాట్లాడుతూ గతంలోనే భవనం శిథిలావస్థ గురించి చెప్పిన ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ప్రథమ ప్లీనరీ కరపత్రం ఆవిష్కరణ

నాగారం, మేజర్‌న్యూస్ : ధర్మసమాజ్ పార్టీ ప్రథమ ప్లీనరీ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ప్రచార కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మామిడిపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.అధిక సంఖ్యలో డీఎస్పీ పార్టీ ప్లీనరీ సభకు తరలిరావాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పేరాల పెద్ద శ్రీనివాస్,పేరాల వీరేష్,పేరాల అర్జున్,ఇరుగు వెంకటేష్,ఇరుగు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఈనెల 4న రాష్ట్ర బీసీ కమిషన్ నల్గొండకు రాక

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయం పై తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ఈనెల 4న రాష్ట్ర బీసీ కమిషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర బీసీ కమిషన్ రాక ఏర్పాట్ల విషయమై శుక్రవారం ఆమె తన చాంబర్‌లో అదనపు కలెక్టర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ అధ్యక్షతన సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, వేడుకబడిన తరగతుల శాఖ కమిషనర్‌లు జిల్లాకు రానున్నట్లు ఆమె వెల్లడించారు. కమిషన్ ఆ రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన సామాజిక వర్గాల వారు, ప్రజాప్రతినిధులు, ఆసక్తి ఉన్నవారి నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషా పై వివిధ వర్గాల వారి అభిప్రాయాలను రాతపూర్వకంగా స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నల్గొండ జిల్లాకు సంబంధించి, మధ్యాహ్నం 12 గంటల నుండి1.30 వరకు సూర్యాపేట జిల్లాకు సంబంధించి, ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని మధ్యాహ్నం 1.30 నుండి 2.30 గంటల వరకు భోజన సమయం ఉంటుందని, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని ఆమె తెలిపారు. అభిప్రాయాలను దరఖాస్తుతోపాటు, ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో (6) సెట్లను బీసీ కమిషన్‌కు సమర్పించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కాజా నజీమ్ అలీ తదితరులు హాజరయ్యారు.

# నేడు డిసిసి విస్తృత స్థాయి సమావేశం

### పాల్గొననున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

### డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకి సంబంధించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొంటారని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, డిసిసిబి చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షులుగా
ఎరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి



ప్రధానకార్యదర్శిగా
వంగాల శ్రీనివాస్ రెడ్డి



కోశాధికారిగా
గుండాల యాదగిరి



నల్గొండ జిల్లా బ్యూరో

గౌరవ అధ్యక్షులుగా గార్లపాటి కృష్ణారెడ్డి, సలహాదారులుగా పి.ప్రభాకర్ రెడ్డి, దోసపాటి సత్యనారాయణ, చింతకింది గణేష్, పి.మట్టయ్య, రాయికింది అంజయ్య, పసుపులేటి కిరణ్, మాదరి యాదగిరి, వెంకటేశ్వర్లు, విజయ్, సాదత్ అలీ, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, జుబేర్ అహ్మద్, వీరస్వామి ఎంపిక చేయగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఎరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా గుండాల యాదగిరి, ఉపాధ్యక్షులుగా కట్టా సుధాకర్, విజయభాస్కర్, యాదయ్య, అశ్వక్ అహ్మద్, ఏ.మధనాచారి, సయ్యద్ జాకిర్ అలీ, సంయుక్త కార్యదర్శులుగా ఉపేందర్ కుమార్, బజరంగ్ ప్రసాద్, మీసాల శ్రీనివాస్, కోమటిరెడ్డి రవీందర్, మహ్మద్ సయ్యద్, పి.రామకృష్ణ, మహిళ కార్యదర్శిగా మంజుల, కల్చరల్ కార్యదర్శి జూలకంటి అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ కార్యదర్శి లింగయ్య, పబ్లిసిటీ కార్యదర్శి వరకాంతం కిరణ్ రెడ్డితో పాటు 8 మంది కార్యవర్గ సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు గార్లపాటి కృష్ణారెడ్డి, చింతకింది గణేష్‌లు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ అంటే జర్నలిస్టుల ఔనత్యాన్ని కాపాడటంతో పాటు బాధితుల ప్రజలకు అండగా నిలువాలని వారన్నారు. ప్రధాన మీడియా, చిన్న పేపర్లు, డెస్క్ జర్నలిస్టులు, ఫోటో గ్రాఫర్లు, వీడియో జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అందరికీ ప్రెస్‌క్లబ్ అండగా నిలవాలని వారు సూచించారు. ప్రస్తుతం మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వంతో సంప్రదిస్తున్నారని వారు తెలిపారు. తమ పట్ల విశ్వాసం ఉంచి నల్గొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలను ఎన్నుకున్నందుకు వారు జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తామని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు వారు కృషిచేస్తామన్నారు. జర్నలిస్టుల ఐక్యతను చాటేవిధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

# రామానుజాచార్యులు చేసిన సేవలు మరవలేనివి

### మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నియోజకవర్గ పాఠశాలల స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ప్రారంభించడం జరిగినది. ముఖ్యఅతిథిగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పాల్గొన్నాడు. మాట్లాడుతూ సామాజిక సేవా రంగాల్లో రామానుజాచార్యులు చేసిన సేవలు మరువలేనివని నేటి తరానికి ఆదర్శప్రాయుడని జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు మొదటి వర్ధంతి జరుపుకోవడం జరుగుతుంది అని మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రామానుజాచార్యులు సేవా రంగాల్లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని లైన్స్ క్లబ్ గవర్నర్‌గా పలుమార్లు పనిచేసే సామాజిక సేవలకు నిలువుటద్దంగా మారారని పేర్కొన్నారు. హాలియాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో రామానుజచార్యులు కీలకపాత్ర వహించారని ప్రభుత్వం ఉన్నత పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేశారన్నారు. అనంతరం పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ హాలియా ద్వితీయ మైనారిటీ గురుకుల తృతీయ బహుమతి ట్రైబల్ వెల్ఫేర్ చతుర్ద బహుమతి జెడ్పిహెచ్ఎస్ పులిచర్ల బాలికల విభాగంలో బీసీ గురుకుల హాలియా ద్వితీయ బహుమతి కేజీబీవీ హాలియా తృతీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ యాచారం చతుర్థ బహుమతి మోడల్ స్కూల్ నిడమనూరు తదితర జట్లు గెలుపొందారు. కార్యక్రమంలో రామాంజచార్యులు కుటుంబ సభ్యులు మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ చంద్రశేఖర్ యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరు నారాయణ గౌడ్, ఎడవల్లి నరేందర్ రెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, ఎంఈఓలు గుండా కృష్ణమూర్తి శ్రీనివాస్, సత్యనారాయణ రాజు పూర్వ విద్యార్థులు కుకుడాల ఆంజనేయులు, జలీల్ పాషా, మలిగిరెడ్డి నాగిరెడ్డి, ఎస్.ఆంజనేయులు, ఎస్.కె అబ్బాస్, షరీఫ్, ఆదిరెడ్డి, కాకునూరు వెంకటేశం, చాపల నరేందర్, ఎస్.శ్రీనివాస్, వెంకయ్య, వెంకట్ రెడ్డి, మోసిన్ అలీ, అన్నపూర్ణమ్మ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలేరు పిహెచ్‌సి సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### ఆలేరు మండల స్పెషల్ ఆఫీసర్‌కు షోకాస్ నోటీస్ జారీ చేసిన కలెక్టర్ ఎం.హనుమంతరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆలేరులో సామాజిక సర్వే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సందర్భంగా ఆలేరు మండల స్పెషల్ ఆఫీసర్ గోపాల్ విధులకు హాజరు కాకపోవడం పై షోకాజు నోటీసు జారీ చేశారు. సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సామాజిక సర్వే కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, సర్వే కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమయపాలన పాటించని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేషెంట్స్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధులకు హాజరుకాని మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రజిని, డాక్టర్ స్వప్న సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న, రాథోడ్‌కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

# ముత్యాలమ్మ గుడికి గంట ప్రదానం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కుంభం దయాకర్ రెడ్డి గ్రామస్తుల ఆరాధ్య దైవం అయిన ముత్యాలమ్మ తల్లి గుడికి గురువారం దీపావళి పండుగ సందర్భంగా 5 కేజీల గంటను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ తన సొంత ఖర్చులతో గుడికి గంటను ప్రదానం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, సోమగోని రమేష్,కుంభం ప్రేమ్ సుందర్ రెడ్డి, కుంభం సురేందర్ రెడ్డి, కుంభం సంతోష్ రెడ్డి, కుంభం అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.